RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
బుధవారం , 15 - 4 -2026

# 50 అడుగుల రోడ్డు వెడల్పు చేయాల్సిందే

- తెలంగాణ వాణి దినపత్రిక కథనానికి స్పందన
-వ్యాపారులను ఆదేశించిన ఆర్ అండ్ బి డి ఈ విశ్వనాథం
- రెండు రోజుల్లో రోడ్డు ఆక్రమణలను తొలగించుకోవాలి



తెలంగాణ వాణి

అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశంలో చెప్పి పోలీసులు, కౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి

## జగన్నాధపురం రహదారి వెడల్పు చేయడంలో జాప్యమేలా

50 అడుగుల రోడ్డు 40 అడుగులకు ఎలా మారుతుంది ?
డిజైన్ మార్పు ఎమ్మెల్యేకు తెలుసా ?
అధికారుల సూచనలను వ్యాపారులు బేకాతరు చేస్తున్నారా!
అధికారులకు ముడుపులు అందడంతోనే రహదారి డిజైన్ మారిందా ?

భద్రాద్రి బ్యూరో (తెలంగాణ వాణి): భద్రాద్రి జిల్లా పరిధిలోని ములకలపల్లి మండల పరిధిలో ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఉన్న జగన్నాధపురంలో జాతీయ రహదారి వెడల్పు తగ్గించాలన్న ఆలోచన వెనుక రహస్యమేమిటో అర్థం కాక జగన్నాధపురం ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఆర్ అండ్ బి, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారుల సూచనలను రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపార వర్గాలు బేకాతరు చేస్తున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నెల 5వ తేదీన ఆర్ అండ్ బి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, పోలీస్ శాఖల అధికారులు వ్యాపార కూడలిగా ఉన్న జగన్నాధపురం గ్రామం వద్ద 50 అడుగుల రోడ్డు తప్పనిసరిగా ఉండాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అయితే నెల 15 రోజులు గడుస్తున్నప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో పట్ల పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి కిరువైపుల బడా వ్యాపారుల సముదాయాలు ఉండటం వల్లనే అధికారులు నోరు మెదపడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆనాడు 50 అడుగుల రోడ్డు తప్పనిసరిగా ఉండాల్సిందేనని ప్రజల సమక్షంలోనే ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ఇచ్చిన గడువు దాటిపోయినప్పటికీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులు తమ భవన సముదాయాలను నేటికి తగ్గించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కొత్తగూడెం నుంచి భద్రాచలం జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న దమ్మపేట క్రాస్ రోడ్డు నుండి అశ్వరావుపేట వద్ద గల మందలపల్లి జాతీయ రహదారి వరకు రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉంది. అయినా నెల 15 రోజులు అవుతున్నప్పటికీ వ్యాపారులకిచ్చిన గడువుదాటి పైన అధికారం నోరు మెదపకపోవడం ఏమిటని సర్వత్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పనులు నేటికీ ప్రారంభం కాకపోగా వ్యాపార కూడలిగా ఉన్న జగన్నాధపురం లో ఆనాడు 50 అడుగులు ఉండాల్సిందే అని స్పష్టం చేసిన అధికారులు, నేడు 40 అడుగులు వెడల్పు ఉంటే సరిపోతుందని అంటున్నట్లు తెలుస్తోంది. వ్యాపారు కూడలిగా ఉన్న ఆ గ్రామంలో ప్రధాన రహదారిని 10 అడుగులు తగ్గించినందుకు అధికారులకు పెద్ద ఎత్తున ముడుపు అందాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఎంతవరకు సమంజసమో అధికారులు ఎవ్వరికి వారు ప్రశ్నించుకోవాల్సి ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రోడ్డు వెడల్పు తగ్గించాలనే ప్రతిపాదన అశ్వరావుపేట ఎమ్మెల్యే దృష్టిలో ఉందా ? లేక సంబంధిత అధికారులకు ముడుపులు ఏమైనా అందాయ అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్డు వెడల్పు 50 అడుగులా! 40 అడుగుల అన్న నమన్యను వక్కనపెట్టి వన్నులు ప్రారంభించాల్సిందేనంటున్న ఆ గ్రామ ప్రజలు. ఇప్పటికైనా పనులు ప్రారంభిస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

epaper.telanganavanidaily.com
14 Apr 2026 - Page 6



భద్రాద్రి బ్యూరో (తెలంగాణ వాణి)
ములకలపల్లి మండల పరిధిలోగల ప్రముఖ వ్యాపారు కూడలిగా ఉన్న జగన్నాధపురంలో ఆక్రమించుకున్న రోడ్డును తక్షణమే తొలగించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాణి దినపత్రికలో వచ్చిన కథనాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆ గ్రామాన్ని సందర్శించిన ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్ ( డి ఈ) విశ్వనాథం జగన్నాధపురం లోని ప్రధాన రహదారిలో ఆక్రమణలను పరిశీలించారు. ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమించుకున్న వ్యాపారులు గతంలో తాను సూచించిన మేరకు 50 అడుగుల రోడ్డు నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. డి ఈ విశ్వనాథం, జగన్నాధపురం గ్రామ సర్పంచ్ కుంజా వినోద్, గ్రామ సెక్రెటరీ ఇబ్రహీంలతో కలిసి రహదారిని పరిశీలించారు. అయితే 50 అడుగుల రోడ్డు నిర్మాణం జరుగుతుందని గతంలోని తాను సూచించానని, కాగా ఇటీవల 40 అడుగులకు కుదించారని జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. మరో రెండు రోజుల వరకు గడువిస్తున్నామని, ఈలోపు ఆక్రమించుకున్న నిర్మాణాలను తక్షణమే కూల్చి వేయాలని ఆదేశించారు. పాల్వంచలోని దమ్మపేట క్రాస్ రోడ్డు నుండి ములకలపల్లి, జగన్నాధపురం గ్రామాల మీదుగా దమ్మపేట నుండి సత్తుపల్లి ప్రాంతంలో గల జాతీయ రహదారిని కలుపుతూ ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. కాగా మరో రెండు రోజుల్లో జగన్నాధపురం లోని రోడ్డు ఆక్రమించుకున్న వారు తక్షణమే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్ అండ్ బి డి ఈ విశ్వనాథంసూచనలను జగన్నాధపురం వ్యాపారులు అమలు చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## అంబేద్కర్ అందరివాడు

రాజ్యాంగాన్ని రక్షించుకోడం మనందరి బాధ్యతరిటైర్డ్ టీచర్ జయమ్మ,
మాజీ జెడ్పిటిసి పరంజ్యోతి రావు



కొత్తగూడెం (తెలంగాణ వాణి)
భారతరత్న నవభాభారత రాజ్యాగ నిర్మాత డా: బి ఆర్ అంబెడ్కర్ 135వ జయంతి వసంతోస్సవాలను 4ఇంక్లైన్ గ్రామ పంచాయతీలోని అంబెడ్కర్ నగర్ లో మంగళవారం తెలంగాణ జై భీమ్ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి హై స్కూల్ రేటెడ్ టీచర్ ఎంట్రీ జయమ్మ మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయనికి చిరస్మరణి డా :బి ఆర్ అంబెడ్కర్ చేసిన కృషి ఆలోచన పట్టుదల సుదీర్ఘ ప్రయాణం ఒకవర్గనికో ఒక కులానికో పరిమిత చెందినవి కాదన్నారు. భారత దేశం లో పుట్టినఅందరికీ వర్తిస్తుందని ఆయన అందరివాడన్నారు. ఈ దేశానిర్మాణ కర్త అని టీచర్ జయమ్మ కొనియాడారు. మాజీ జడ్పీటీసీ గిడ్ల పరంజ్యోతి రావు మాట్లాడుతు అంబెడ్కర్ జయంతిని ప్రభుత్వాలు, సంస్థలు సమాజలోని అన్నివరగ్గాల ప్రజలు నిర్వహించడం హర్షనీయమన్నారు. అంతేగాక ప్రజల్లో చైతన్యం, మహిళాల కోసం ఆస్తి హక్కు, అన్ని వర్గాల కోసం విడాకుహక్కు కల్పించడం జరిగిందన్నారు. అంతేగాక కార్మికుల దోపిడికి వ్యతిరేకం గా రోజువారీ 12గం నుండి 8గ :లకు కూడిన చట్టాన్ని తెచ్చారని పేర్కొన్నారు. ఈ దేశం అర్థశాస్త్రం గురించి చెప్పాలంటే ఒక రూపాయి కోసం పి హెచ్ డి చేసారన్నారు. ఎంప్లాయిస్ స్టేట్ కార్పొరేషన్, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ కుపునాదులు వేశారని, విద్యార్థి ని, విద్యార్థుల ప్రయోజనం, కార్మికులు కర్షకుల, ఉద్యోగుల ఎస్సి ఎస్ టి, బీసీ అన్ని వర్గాలు ముఖ్యమనే విదంగా అంబెడ్కర్ జయంతిని జరుపుకోవడాన్ని పరంజ్యోతి రావు కొనియాడారు ఇంకా ఈ కార్యక్రమం లో ఏరియా ఐ ఎన్ టి యు సి నాయకులు వై శంకర్,రాష్ట్ర వి యార్ది నాయకులు ఇ భార్గవి, ఈ హిమాబిందు, పడమటి ప్రవళిక, జిల్లా మహిళా నాయకురాల్లు మంగాదేవి, పార్వతి,రక్షిత,జిల్లా ఎస్ యస్టి బి సి నాయకులు వై మెగాశ్యాం, దుర్గాప్రసాద్ నాగేందర్, మారే పల్లి రాకేష్ తదితరులు అంబెడ్కర్ జయంతి ఘనగా నిర్వహించడం కొరకు సహకరించి అంబెడ్కర్ ను కొనియాడారు.

## అంబేద్కర్ జయంతి న్యాయ బోజ్ సహా పంక్తి భోజనం

కొత్తగూడెం (తెలంగాణ వాణి)



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని కొత్తగూడెం నియోజకవర్గంలోని పలు చోట్ల అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గొల్ల శీను, జెల్లీ కిరణ్ దుర్గయ్య, చంద్రయ్య తదితర అంబేద్కర్ ఉత్సవ కమిటీ, బాబు క్యాంపు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షాలు తోట దేవి ప్రసన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దేవి ప్రసన్న మాట్లాడుతూ అణగారిన అట్టడుగు వర్గాల వారి కోసం ఆయన అంకితం చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం పనిచేయాలని, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ కూడా ఏకతాటి పైన రావాలన్నారు. అనంతరం సహ పంక్తి భోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎ కోఆర్డినేటర్ పిసిసి స్పోకెన్ పర్సన్ అశోక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, కాంగ్రెస్ నాయకులు సుందర్ రాజ్, పురుషోత్తం, యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గం ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, మతిన్, శివ, మహేష్, ప్రణవ్ వార్డు మెంబర్స్ కాంగ్రెస్ నాయకులు తదితరులతోపాటు షెడ్యూల్ కులాల నాయకులు మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## టిజి.అర్టిసి ని ఆదర్శంగా తీసుకొని సమ్మెను కొనసాగించాలి

- ఎస్ టియు జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్

కొత్తగూడెం (తెలంగాణ వాణి)
ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు నిర్వహించిన సమ్మెను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగ, ఉపాధ్యాయులు సమ్మె చేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్ పేర్కొన్నారు. గత రెండు రోజులుగా పిఆర్టియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తన దీక్షకు సంఘీభావం తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆరు డి.ఏ లు ప్రభుత్వం ఇంత వరకు ఇవ్వలేదని, భారతదేశం లోని ఏ రాష్టం లో కూడా ఈ విధంగా పెండింగులో లేవని పేర్కొన్నారు. తెలంగాణ లోనే ప్రభుత్వం ఈ విధంగా చేయడం భావ్యంకాదని, గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం పి.ఆర్.సి ఇవ్వకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. పెండింగ్ బిల్లులు కూడా రావడంలేదని, రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయులు వందలాది మంది చనిపోతున్నా.. గౌరవ హైకోర్టు కూడా మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వంలో చలనం లేకపోవడం విచారకర్మన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డి.ఏ, పి.ఆర్.సి. పెండింగ్ బిల్లులు వెంటనే ఇస్తామని, సి.పి.ఎస్ రద్దు చేస్తామని వాగ్దానం చేసి రెండున్నర సంవత్సరాలు దాటినా ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని ఆలోచించారు . ఉపాధ్యాయులు సర్వే చేసిన డబ్బులు కూడా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. 317 జి.ఓ ఇప్పుడు, అప్పుడు అంటూ ఉద్యోగ,




ఉపాధ్యాయులను ఇబ్బందులు, కలగ జేయడం మంచిది కాదు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా ఉద్యమాలు చేస్తేనే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. టి.జి. ఆర్.టి.సి ని ఆదర్శంగా తీసుకొని సమ్మెకు వెళ్తేనే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు నెలకు రెండు వేలకోట్లు ఇవ్వాలని ఎస్.టి.యు భద్రాద్రి జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్. గణేష్, సి.పి.ఐ. జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. సాబీర్ పాషా, ఎస్.టి.యు. భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ. రమణ, పి.ఆర్.టి.యు టి.జి. రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు డి.వి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమానికి హాజరైనారు.

## ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు




కొత్తగూడెం (తెలంగాణ వాణి)
తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఉన్న శ్రీ అంబేద్కర్ గారి విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్పీచ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ ప్రతినిధులు, ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులులోగాని శ్రీనివాస్, మహమ్మద్ ఖాసిం, ఖాదర్ మోహినుద్దీన్,థామస్, సమ్మయ్య, నాగభూషణం, జ్యోతిరాణి,జరీనాబీ, అంజమ్మ, హైమావతి, కళ్యాణి, కళావతి, యశోద, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు నడుం బిగించడం హర్షనీయం
రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య






కొత్తగూడెం (తెలంగాణ వాణి)
ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ రెండు రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరం లో జిల్లా సంఘం నాయకులు డి వెంకటేశ్వరరావు బి రవి చేపట్టిన కార్యక్రమం అభినందనీయమని పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో రెండు రోజులు ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ దీక్షలో స్వయంగా జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం రాష్ట్రానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి అన్ని సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు పేరుకుపోయిన నేపథ్యంలో భద్రాద్రి జిల్లా నాయకత్వం రెండు రోజుల దీక్షా శిబిరం ఏర్పాటు చేయడం సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. రాష్ట్ర నాయకత్వం కూడా పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి డి . వెంకటేశ్వర రావు , బానోత్ రవి రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయ ఉద్యోగుల తరుపున ఈ రోజు గళం విప్పారన్నారు. ఈ గళం మన సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం స్ఫూర్తి ని కొనసాగిస్తాం అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు నిర్వహించిన పద్ధతిలోనే ఈ ఉద్యమాన్ని కూడా కొనసాగించాలని పిలుపునిచ్చారు. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెండు రోజులు పాటు దీక్ష శిబిరాలు నిర్వహించడం సహసో పేతమైన చర్య అని కొనియాడారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కోనేరు చిన్ని



పాల్వంచ (తెలంగాణ వాణి)
భారత రాజ్యాంగ నిర్మాత..! భారతరత్న.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని పాల్వంచలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని)పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ భవిత,3వ డివిజన్ కార్పొరేటర్ హోలీ శ్రీను,6వ డివిజన్ కార్పొరేటర్ బి.ఎస్ రావు,43వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ భాస్కర్ 45వ డివిజన్ కార్పొరేటర్ దంతబోయిన నరేష్,55వ డివిజన్ కార్పొరేటర్ హరిహరన్ యాదవ్,59 వ డివిజన్ కార్పొరేటర్ రవి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నాడ కృష్ణ,కాపర్తి వెంకటచారి,భావ సింగ్ టి.యు.ఎఫ్ నాయకులు మల్లూర్,వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లేనే సమానత్వాన్ని పొందుతున్నాం రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మనందరి బాధ్యత

మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం (తెలంగాణ వాణి)
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జై భీమ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అలాగే సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి వేడుక లకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కష్టించి బలమైన రాజ్యాంగాన్ని నిర్మించారని చెప్పారు. భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాజ్యాంగం వల్లే అన్ని రంగాల్లో నేడు మహిళలు కూడా రాణిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం వల్ల ప్రజాప్రతినిధులుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ముందంజలో ఉన్నారని అన్నారు. తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు రామవరం పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు ఆ ప్రదేశం బహిరంగ మూత్ర విసర్జనకు కేంద్రంగా ఉంటూ దుర్గంధం వెదజల్లేదని గుర్తు చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామవరం నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం (తెలంగాణ వాణి)
అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైనా విద్యను ఆయుధంగా మలుచుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి,పోస్ట్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నతనం నుంచి సామాజిక వివక్షను ఎదుర్కొన్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకున్నారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిందని,భారత రాజ్యాంగం బలహీనవర్గాలకు రక్షణ కవచమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరి ఇంట్లో ఖచ్చితంగా రాజ్యాంగ పుస్తకం ఉండాలని దాన్ని ప్రతీ ఒక్కరూ చదవాలని కోరారు. ఆయన రచనలు చదవడం వల్ల ఆయన ఆలోచన విధానం అర్థమవుతుందని ప్రతి ఒక్క భారతీయుడు అంబేద్కర్ రచనలను చదవాలని అన్నారు. అంబేద్కర్ తన చదువును,జీవితాన్ని పూర్తిగా అణగారిన వర్గాల అభివృద్ధికి అంకితం చేశారని ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లిఖార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్



వీరు నాయక్,చెనిగరపు నిరంజన్ కుమార్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నిట్ట నర్సింహ రావు తదితరులు పాల్గొన్నారు.